# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 30 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 6






## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**భువనగిరి, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మరియు ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిలు శనివారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. వారికి పండితులు స్వాగతం పలికి వేదాశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారితోపాటు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు. అనంతరం భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పద్మకు ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు తాతా నగర్ కు చెందిన మహేష్ కు ముందస్తు 2లో...

# 'మరి'... 'హామీల'... మాటేమిటి...?




- అభివృద్ధి ఆధునీకరణ పనుల పట్ల స్థానిక వ్యాపారుల హర్షం
- మంత్రి హామీల అమలుకై బాధితుల ఎదురు చూపు
- పేట మెయిన్‌రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలను కోల్పోయిన బాధితుల రోధన
- పనులను మరింత వేగానికి మున్సిపల్ అధికారుల కసరత్తు
- తమకు న్యాయం చేయాలంటున్న ప్రభుత్వానికి వేడుకోలు

**సూర్యాపేట, ఏప్రిల్ 29 (మనం ప్రతినిధి) :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో 2019 ఆగస్టు మాసంలో.... మెయిన్‌రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమై ఇంతకాలం పూర్తికాక..... ఎన్నో అటుపోట్లను ఎదుర్కోంటున్న విషయం తెలిసిందే..... పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ కొరకు అదే ఏడాది అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవడంలో భాగంగా రహదారి ఇరువైపులా రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోయిన.... బాధితులు కొందరు న్యాయ స్థానాన్ని ఆశ్రయించడంలో ఇప్పటివరకు ఆధునికరణ పనులకు అంతరాయం ఏర్పడింది.... ఎట్టకేలకు న్యాయ స్థానం నుండి అనుమతి లభించడంతో యుద్ధ ప్రాతిపధికన ఆధునికరణ పనులను ఆగమేఘాలపై చేపట్టడంలో మున్సిపల్ అధికారులు నిమగ్నమయ్యారు... పనులు జరుగుతున్న తీరును రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి కూడా ఇటీవల పరిశీలించడం తెలిసిందే..... ఇదిలా ఉండగా ఆధునికరణ పనుల్లో భాగంగా ఆస్తులు కోల్పోయిన కొందరి బాధితుల పరిస్థితి మరి..... దయనీయంగా తయారు అయ్యింది.... ఆ రహదారి విస్తరణ పనులు ప్రారంభించే సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి తమకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని బాధితులు లబోదిబో అంటున్నారు..... విషయంలోకి వె ళితే...... మెయిన్‌రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకి ఇరువైపులనున్న 270 దుకాణాలు నెలమట్టం అయ్యాయి..... అప్పటి విస్తరణలో భాగంగా సుమారు 20 మంది పూర్తి స్థాయిలో స్థలాలు, దుకాణాలు కొల్పోవడం జరిగింది...... అదేవిధంగా 55 మంది దుకాణుదారులు కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే...... ఇప్పటికే విడుతల వారిగా 52 మంది కేసు ఉపసంహరించుకున్నారు. మిగిలిన ఇద్దరు స్టే ఆర్డర్ నెం: 21913/2019, 21497/2019 లను తీసుకుని వచ్చిన విషయం విధితమే..... అయితే ఈ స్టే ఆర్డర్‌తో పాటు కేసును సైతం హై కోర్టు పూర్తిగా కొట్టివేయడం జరిగిందని, కోర్టుకు సెలవులు ఉన్న కారణంగా ఆర్డర్‌కు సంబంధించి కాపీ త్వరలో తమకు అందనున్నట్లు మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. మున్సిపల్ ప్లానింగ్ అధికారులు చెబుతున్నారు...... ఇదిలా ఉండగా బాధితులు కొంతమంది నష్ట పరిహారం చెల్లించాలని వేసిన కేసుకు సంబంధించి..... జిల్లా సివిల్ కోర్టులోనే 2లో...

# నల్గొండలో జరిగింది నిరుద్యోగుల సభ కాదు..

### కేవలం కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల సభ

- బట్ట కాల్చి మీద వేసి కార్యక్రమం కాంగ్రెస్ నేతలు చేశారు
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్గొండ, ఏప్రిల్ 29(మనం ప్రతినిధి) :** శుక్రవారం రోజు నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిజమైన నిరుద్యోగుల సభ కాదని కాంగ్రెస్ నిరుద్యోగుల సభ అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం వాటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, స్థిరత్వం ,మతిస్థిమితం లేని వ్యక్తి. ఉదయం ఆఖఖి తో ,మద్యాహ్నం కాంగ్రెస్ ,సాయంత్రం ఆబ్క తో మంతనాలు చేసింది 2లో...

# పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల తుది పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### ---మొత్తం 25 పరీక్ష కేంద్రాలలో 11239 మంది అభ్యర్థులకు నిర్వహించనున్న పరీక్షా

### ---రాత పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### ---పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

### - నల్గొండ జిల్లా ఎస్పీ అపూర్వరావు

**నల్లగొండ, ఏప్రిల్ 29 (మనం ప్రతినిధి) :** నేడు నిర్వహించనున్న పోలీస్ కానిస్టేబుల్ తుది పరీక్ష నిర్వహణకు పోలీస్ నియామక మండలి సూచనల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా యస్ పి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రాల వద్దకు గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. రాత పరీక్ష కోసం నల్లగొండ పట్టణ కేంద్రంలో 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి 11,239 మంది అభ్యర్థులు పరీక్షకు అర్హత సాధించారని వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు విధించడం జరిగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్,ఇంటర్ నెట్ సెంటర్స్, అన్ని మూసి వేయాలని,పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని తెలిపారు.పరీక్ష నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించబడదని తెలిపారు.

# "మరి".."హామీల".... మాటో....?



(మొదటి పేజీ తరువాయి)

ల్యాండ్ ఆక్విసెషన్‌లో భాగంగా కేసు వేసి సమస్యను పరిష్కరించుకోవాలని హై కోర్టు సూచించిందని మున్సిపల్ అధికారులు తెలుపుతున్నారు...... దీంతో ప్రభుత్వానికి రోడ్డు విస్తర ణ పనులు పూర్తి చేసేందుకు మార్గం సులభమైంది..... అయితే ఆ ఇద్దరు బాధితులు మాత్రం స్టే ఆర్డర్ ను కొట్టి వేయడం జరిగిందే తప్ప, తాము కేసును ఉపసంహరించుకోలేదని చెబుతున్నారు..... ఇదంతా ఒక ఎత్తు అయితే ఇటివల విస్తరణలో పనుల్లో భాగంగా స్థానిక పూల సెంటర్ చౌరస్తాలో.... గతంలో ఇరువైపులా రోడ్డు మొత్తం 80 ఫీట్లు అని చెప్పి ఆ విషయాన్ని ఇప్పుడు మాత్రం కూడలి అనే సాకుతో ఇరువైపులా రోడ్డు వెడల్పును 100 పీట్లను అధికారులు పెంచడంతో కూడలి నందు ఉన్న కొంతమంది బాధితులు తీవ్రంగా నష్టపోతున్నారు.... ఏది ఏమైనా ఈ రోడ్డు విస్తరణలో మొదటినుండి తమ నివాసాలు, స్థలాలు పూర్తి స్థాయిలో కొల్పోయిన కొంతమంది బాధితులకు... మంత్రిని స్వయంగా కలిసి తమగోడును వెళ్లగక్కడంతో బాధితురాలు గుండా భారతమ్మకు డబుల్ బెడ్ రూం కేటాయిస్తానని హామీ ఇవ్వడంతోపాటు పూర్తి స్థాయిలో నష్టపోయిన వారిని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో దుకాణాలను కేటాయిస్తానని హామీ తెలిసిందే..... సుమారు మూడు సంవత్సరాలకు పైగా గడుస్తున్న తమకు ఏటువంటి న్యాయం జరుగలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు....

### చౌరస్తాను 50 ఫీట్లు పెంచితే రోడ్డున పడుతాః పాలవరపు నాగేశ్వర్రావు



మెయిన్ రోడ్డు విస్తరణలో భాగంగా గతంలోనే తనకు ఉన్న రెండు మడిగల్లో ఒకటి పూర్తి స్థాయిలో కొల్పోయానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు....... అయితే ఇటివల కోర్టు నుండి రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కావడంతో పూల సెంటర్ చౌరస్తాలో ట్రాఫిక్ రిత్యా 50 ఫీట్లు కూల్చనున్నట్లు అధికారులు తెలపడంతో బాధితుడు నాగేశ్వర్రావు తనకు ఉన్న ఒక్క ఆధారం ఆ దుకాణమేనని దీంతో అదికూడా నేట మట్టమై రోడ్డున పడుతానని మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధుల ముందు కన్నీటి పర్యంతం అయ్యారు...... తమకు వచ్చే ఈ దుకాణ అద్దె రూ. 10 వేలతోనే తన భార్యనేను జీవిస్తున్నామని, 40 ఫీట్లు కూలిస్తే తన దుకాణం తనకు దక్కుతుందని తెలిపారు......

# నల్గొండలో జరిగింది

(మొదటి పేజీ తరువాయి)

వాస్తవం కాధా ? దానికి ప్రత్యక్ష్య సాక్ష్యులు నిన్న వేదిక పై ఉన్న వారే. మునుగోడు ఉప ఎన్నికలలో కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆబ్క కి ఓటు వేయమని చెప్పింది వాస్తవం కాదా?2004 అసెంబ్లీ ఎన్నికలలో గుత్తా సుఖేందర్ రెడ్డిని ఓడించానని గొప్పలు చెప్పుకుంటున్న కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. 2018లో నా శిష్యుడు , నా తమ్ముడు కంచర్ల భూపాల్ రెడ్డి చేతిలో ఎందుకు ఓటమిపాలయ్యాడో చెప్పాలి. ఆయన కుటుంబ సభ్యులను సైతం గతంలో బి ఆర్ యస్ పార్టీ నేతలు ఓడించారు. అనవసరముగా బిఆర్ఎస్ నాయకులపై , జిల్లా మంత్రి పై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి. జరిగిన నిరుద్యోగుల సభ వేదిక పై ఉన్న కోమటి రెడ్డి,జానా రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు రేవంత్ రెడ్డి వందలాది కోట్లకు అదిపతులే..నాకు ఐదు ఎకరాల భూమి లేదు అని మాయ మాటలు చెప్పే నేతలు హైదరాబాద్ లో విల్లాలు, హీటెక్ సిటీ లో భూముల సంగతి గురించి చెప్పాలి. కమిషన్లు తీసుకొని కాంగ్రెస్ నాయకులు వదిలేసి వెళ్లిన ఉదయ సముద్రం ప్రాజెక్టు ను మేము పూర్తి చేసాం. ఇంకో పది రోజుల్లో ఉదయ సముద్రంలోకి నీళ్ళు వస్తాయి. ముఖ్య మంత్రి కేసిఆర్ దత్తతతో నల్గొండలో జరుగుతున్న అభివృద్ధి పనులు వాళ్లకు కనిపించడం లేదా, నల్గొండ మరియు సూర్యపేట జిల్లాల లో ప్రభుత్వ మేడికల్ కళాశాలలను ఏర్పాటు చేసాం. కాలువలకు పరిమితం అయిన ఎస్ఎల్‌బిసి, ఎస్ఆర్ఎస్‌పి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు లను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది. దాదాపు 40 వేల కోట్లతో యదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీ మేరకు పూర్తి అయిన బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ను వచ్చే 15 రోజుల్లో ప్రారంబించడం జరుగుతుంది. తుంగతుర్తి, కోదాడ , ధర్మ రెడ్డి మరియు పిళ్లైపల్లి కాలువలను కాంగ్రెస్స్ హయాంలో కోమటిరెడ్డి కాంట్రాక్ట్ తీసుకొని మధ్యలో వదిలేసిన మాట వాస్తవం కాదా.... అట్టి ప్రాజెక్టులను తెలంగాణ ప్రభుత్వం పూర్తి చేసి సాగు నీటిని అందిస్తున్న ఘనత సిఎం కేసిఆర్ గారికి దక్కింది. 65 వేల కోట్లతో రైతులకు రైతు బంధు ఇస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ రాష్ట్రమే. అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే ఎకరాకు 10వేలు ఇస్తున్న రాష్ట్రము ఒక్క తెలంగాణ మాత్రమే కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఐటి మంత్రిగా మూడు సంవత్సరాలు పని చేశారు. ఆయన నల్గొండ కి ఐటి తీసుకురాలేక పోయారు .కానీ కేటీఆర్ ఐటి మంత్రిగా నల్గొండకి ఐటి తీసుకువచ్చారు. త్వరలోనే ఐటి టవర్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుంది. మన పక్కన ఉన్న రాష్ట్రాల్లో కేవలం 15 కింటాల ధాన్యం మాత్రమే కొంటున్నారు. కానీ మన రాష్ట్రంలో పండిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశానికే తలమానికంగా నిలిచాయి. కళ్ళు ఉండి చూడలేని కబోదుల్లా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారు. అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకుల వ్యవహారశైలి ఉన్నది.వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు ఏం అభివృద్ధి చేశారు.ఇప్పుడు ఎంత అభివృద్ధి జరుగుతోందో వాళ్ళు ఆత్మ విమర్శ చేసుకోవాలి .కాంగ్రెస్ నాయకులకు అధికార యావ తప్ప మరొకటి లేదు. ఎప్పుడు అధికారంలోకి వద్దమా.. ఎప్పుడు ఈ రాష్ట్రాన్ని దోచుకుందామా అనే ఆలోచన తప్ప కాంగ్రెస్ నేతలకు వేరే ఆలోచన లేదు. కాంగ్రెస్ నాయకుల చేతికి అధికారం ఇస్తే రాష్ట్రం కుక్కలు చింపిన ఇస్తారు మాదిరిగా అవుతుంది అని ప్రజలకు తెలుసు. ఒకే వేదికపై కూర్చోలేని వారు,ఒక్కరితో ఒక్కరు మాట్లాడుకోలేని వారు,ఒక్కటిగా ఒక్క మాటమిద ఉండలేని వారు మీరు అధికారంలోకి వచ్చే పరిస్థితి ఉందా ? .ఆత్మ విమర్శ చేసుకోండి .కేంద్రం ఎన్ని ఇబ్బందులు పెట్టిన తట్టుకొని తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉంది అంటే అది కేవలం కేసీఆర్ గారి పాలన దక్షితతోనే .అభివృద్ధి నిరోదకులు అయిన కాంగ్రెస్, బిజెపి నాయకులకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరుతున్నాం .. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలననే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష..అని అన్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని

(మొదటి పేజీ తరువాయి)

వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సమక్షంలో వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామానికి చెందిన 15 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. అనంతరం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం ఉదయం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరిశీలించారు. వెంటనే మిల్లర్ తో ఫోన్లో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఆయన రైతులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని రైతులు అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా గజ్వేల్ రమేష్ బాబు



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 29 (మనం న్యూస్ ) :** యాదాద్రి దేవస్థానం లో విధులు నిర్వర్తిస్తున్న గజ్వేల్ రమేష్ బాబు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . శనివారం హైదరాబాదులోని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గజ్వేల్ రమేష్ బాబు ఎన్నిక జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రధాన దేవాలయాల జేఏసీ చైర్మన్ గా విశేష సేవలందించి పదవికి వన్నెతెచ్చిన గజ్వేల్ రమేష్ బాబు కృషిని గుర్తించి సెంట్రల్ స్థాయిలో ఉన్నత పదవిని కట్టబెట్టి బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట కు చెందిన గజ్వేల్ రమేష్ బాబు ఎన్నిక పట్ల జిల్లాలోని నాన్ గెజిటెడ్ ఆఫీసర్లు సంతోషం వ్యక్తం చేసి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా గజ్వేల్ రమేష్ బాబు మాట్లాడుతూ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించనున్నట్లు, తన పదవికి పూర్తి న్యాయం చేస్తూ అందరికీ అందుబాటులో ఉండనున్నట్లు ఆయన తెలిపారు. తనను ఎన్నుకున్న సందర్భంగా సహకరించిన, పాల్గొన్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గజ్వేల్ రమేష్ బాబును పలువురు సత్కరించి అభినందనలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

## సిపిఎం రాష్ట కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



**మిర్యాలగూడ,ఏప్రిల్ 29 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఐకెపి సెంటర్లలో ధాన్యం కొనుగోలు కాక రైతాంగం తీవ్రమైనటు వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రైతాంగ ఇబ్బందులు తొలగించాలని అలా తొలగించాలంటే ఐకెపి సెంటర్లు నిల్వ ఉన్నటువంటి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాలలో గత నెల రోజుల నుండి రైతులు ధాన్యాన్ని తీసుకొని వచ్చి ధాన్యం అమ్మకం కాక వాతావరణం లో వస్తున్నటువంటి మార్పుల వలన ఎప్పుడు వర్షం వస్తుందో, ఎక్కడ ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఆగమైతుందోనని రైతులు తీవ్రమైనటువంటి ఆందోళన చెందుతున్నారని ఆందోళనలు ప్రభుత్వం చెవికి అధికారుల దృష్టికి రావడం లేదా అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎంత పంట వేశారు? ఎంత పంట ఐకేపీ కేంద్రాలకు వస్తుందని ముందస్తు ప్రణాళిక ,ప్రభుత్వానికి ప్రభుత్వ యంత్రాంగానికి.లేకపోవడం సిగ్గుచేటని వారి పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ఐకెపి సెంటర్లలో ధాన్యం లోడ్ ఎత్తాలంటే రైతుల వద్ద నుంచి అదనంగా డబ్బులు అడుగుతున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయని అవి రాకుండా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాలకు వచ్చినటువంటి దాన్యం కప్పి ఉంచడానికి టార్పాట్లు కూడా రైతులు అందించలేని దీనమైన స్థితిలో ఈ ప్రభుత్వం ఉందా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన అవార్డుల ధాన్యాన్ని ఖరీదు చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బింగ్ మల్లేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిల్లుట్ల సైదులు ఇతర రైతాంగం పాల్గొన్నారు

# కొనసాగుతున్న వీవోల నిరవధిక సమ్మె

## .....పట్టించుకోని కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు



**చింతపల్లి ఏప్రియల్ 29(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలో ఐకేపీ వీవోలు శనివారం మమ్మరంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సమ్మెకు బీఎస్పీ, బీజేవైఎం నాయకులు మద్ధతు తెలిపి మాట్లాడారు. ఈ మేరకువారు వ ూట్లా డ ుత ూ......ఎంతో కాలంగా పని చేస్తున్న వీవోలను గుర్తించి వారిని సీసీలుగా ప్రమోషన్‌గా అందించాలని డిమాండ్ చేశారు. వీవోలందరూ చెట్ల కొమ్మలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ..సమ్మె చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీను, కవిత, నిర్మల, మేఘమాలచ జంగయ్య, విజయలక్ష్మి, బీజేవైఎం నాయకులు రమేష్, శ్రీలత, పావని, ఆశ్వినీ, భార్గవి, అమృత, మంజుల, పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి

**– బీఆర్ఎస్ నేత సంజయ్ దాస్ గౌడ్**

**చిట్యాల, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నేతలు,పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్,మంత్రి జగదీశ్ రెడ్డి లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలో జరిగిందని తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ అన్నారు. ఎన్నో సంవత్సరాలు దేశాన్ని, ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లే నిరుద్యోగ సమస్య ఉందని..తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ప్రత్యక్షౌగా, పరోక్షంగా ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించింది కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఐటీ మంత్రిగా ఉండి ఐటీ హబ్ ను ఏర్పాటు చేయలేని దద్దమ్మ అన్నారు.. ఆయన ఏపార్టీ నాయకుడో వెంకట్ రెడ్డి కే సోయి లేదన్నారు. మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి జిల్లా లో ఏయిమ్స్ తో పాటు రెండు మెడికల్ కాలేజీలు,యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పాటు ఎన్నో అభివృధి పనులు చేశారు అన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి మచ్చలేని తెలంగాణ ఉద్యమ నాయకుడు అన్నారు. ఫ్లోరోసిస్ నీ రూపు మాఫీ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు అందిస్తున్న దేశంలోనే ఏకైక ప్రభుత్వము సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్నారు.. కాంగ్రెస్ నాయకులకు అభివృధి కనపడుత లేదని మా ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం లో చూపించుకుని అద్దాలు పెట్టుకొని అభివృధి చూడాలని ఎద్దేవ చేశారు.



## పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు అన్నదానంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న పిల్లుట్ల శీనన్నకు అభినందనీయం

**– ఓయూ జెఏసి అధ్యక్షులు కందుల మధు, కొండమీది గోవిందరావు**



**కోదాడ, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** పోటీ పరీక్ష లకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు బిఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇంఛార్జి పిల్లుట్ల శ్రీనివాస్ అందిస్తున్న సహకారం అభినంద నీయం అనీ ఓయూ జెఏసి అధ్యక్షులు కందుల మధు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని బాపూజీ శాఖ గ్రంధాలయంలో 24వ రోజు భోజన వసతి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.నిరుద్యోగులు ఆత్మ విశ్వాసం పెంచుకోని పరీక్షలకు సిద్ధమై విజయం సాధించాలన్నారు.దాతలు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. అనంతరం బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జీ పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత నేడు పేపర్ లేకేజీ లతో అనేక విధాలుగా నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఇటువంటి సమయంలో వారికి భరోసా ఇవ్వాలన్నారు.దూర గ్రామాల నుండి వచ్చి కోదాడ గ్రంధాలయం లో ఉద్యోగాల పరీక్షలకు సిద్ధం అవుతున్న వారికి భోజన వసతి కల్పించి తనకు తోచిన సహకారం అందిస్తున్న అన్నారు.ఈ కార్యక్రమంలో కొండమీది గోవిందరావు,బిఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన సచివాలయ ప్రారంభ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

**– రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య సూర్యపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ చీఫ్ కోఆర్డినేటర్**

**కోదాడ, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** స్థానిక నయా నగర్ లోని బాప్టిస్ట్ చర్చి ఆవరణలో కోదాడ నియోజకవర్గ క్రిస్టియన్ నాయకుల సమావేశం సూర్యాపేట జిల్లా యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ వి యేసయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో పలువురు వక్తులు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ క్రైస్తవుల పక్షాన క్రైస్తవుల ప్రధాన పండుగ అయిన క్రిస్మస్ ను అధికారికంగా జరుపుతున్నారు అని వారు తెలిపారు.పేద ప్రజలకు వస్త్రాలు,భోజనాలు పెట్టి గొప్పగా చేస్తున్నారు అని వారు అన్నారు.క్రిస్టియన్ల కొరకు సమాధుల తోటలు,క్రిస్టియన్ భవన్ల ఏర్పాటు చేస్తూ క్రైస్తవుల గుండెల్లో చెరుగని ముద్రగా నిలిచిపోయారు. ఈసారి కూడా తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కెసిఆర్ ప్రధానమంత్రి కావాలని ప్రత్యేకమైన ప్రార్థనలు చేశారు.క్రిస్టియన్ ఎమ్మెల్సీ స్థానం 33 జిల్లాలలో నిరంతరం క్రైస్తవుల మధ్యలో ఉండి క్రైస్తవుల బాగోగులను చూసుకుంటూ అందరికీ తెలిసిన వ్యక్తి తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గోనె సాల్మన్ కి ఇప్పించాలని కెసిఆర్ కి విజ్ఞప్తి చేశారు.సీఎం కేసీఆర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేసి అంబేద్కరిస్టుల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు.మత సామ్రాస్యాన్ని కాపాడుటలో ఇంతకు ముందున్న ఏ




ప్రభుత్వాలు కృషి చేయలేదన్నారు.కోదాడ నియోజకవర్గంలో మరొకసారి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఇంకా ఈ సమావేశంలో శ్రావణ్ కుమార్ ప్రార్థన చేసి దీవించారు.ఈ సమావేశంలో కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు అబ్రహం,చిలుకూరు మండల అధ్యక్షులు రమేష్,అనంతగిరి మండల అధ్యక్షులు రామారావు, కోదాడ పట్టణ ఉపాధ్యక్షులు ప్రభుదాస్,సెక్రటరీ సురేష్ బాబు,పొలు చారి,చిలుకూరు అబ్రహం,రాంబాబు,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ చేయాలంటూ నిరవధిక సమ్మె




**గుండాల, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఔట్సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని నాలుగు సంవత్సరాల శిక్షణ కాలాన్ని సర్వీస్గా పరిగణించాలంటూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారం రోజున మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శాంతియుత నిరవధిక సమ్మె రెండవ రోజు చేపట్టారు సమ్మెకు సంఘీభావం సీనియర్ పంచాయతీ కార్యదర్శులు దయాకర్ రెడ్డి రమేష్ మునువార్ ధనుంజయ తెలిపారు ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసాచారి రాజు ప్రియాంక బాల లక్ష్మి విజయ సరిత సైదులు రమేష్ నూరుద్దీన్ మౌనిక నాగరాజు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మేడే సందర్భంగా వాడవాడలా ఎర్రజెండాలు ఎగరాలి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

**వలిగొండ, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో వాడవాడల ఎర్రజెండాలు ఎగరాలని, బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులకు వివరించాలని, బిజెపి దుష్ట విధానాలను ఎండగట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా అన్ని గ్రామాల్లో అన్ని వాడల్లో ఎర్రజెండాలు ఎగురవేసి కార్మిక హక్కుల రక్షణకై నినాదించాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఎన్నడూ లేని విధంగా కార్మికులు పనిచేసే వివిధ చోట్ల సమ్మె చేయడానికి యూనియన్ పెట్టుకోవడానికి హక్కులు లేకుండా చేస్తుందని అన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ధరల పెరుగుదల జరిగి కార్మికులు, పేద ప్రజలు, సామాన్య, మధ్యతరగతి ప్రజలు మూడు పూటల తిండి తినలేని పరిస్థితులు కల్పించిందన్నారు. పేదలను దోచి కార్పొరేట్లకు అప్పనంగా కారు చౌకగా వివిధ పరిశ్రమలను ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెడుతుందన్నారు. దేశంలో స్వాతంత్రం రాకముందుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి మొత్తం కార్పొరేటీకరణ చేస్తుందని అన్నారు. బిజెపి ని దేశంలో ఓడించకుంటే కార్మికుల హక్కులు తోపాటు రాజ్యాంగాన్ని సమూలంగా మారుస్తుందని అన్నారు. మే డే సందర్భంగా జరిగే మేడే ఉత్సవాలలో ప్రజలందరూ, కార్మికులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడు తూ ప్రభుత్వం దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని ఐకెపి సింగిల్ విండో కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని పంట నష్టపోయిన రైతులను పరిహారం ఇచ్చి వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మే 2న మండల వ్యాప్తంగా ఐకెపి సింగిల్ విండో కేంద్రాల్లో సౌకర్యాల కోసం డిమాండ్ చేస్తూ సందర్శన చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు మొగిలి పాక గోపాల్ అధ్యక్షత వహించగా మండల కార్యదర్శివర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మెరుగు వెంకటేశం, కల్కూరి రామచందర్, పీజీ రెడ్డి, మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ

**చిట్యాల, ఏప్రిల్ 29 (మనం న్యూస్)** : చిట్యాల మండలం పేరేపల్లి గ్రామ సర్పంచ్ అంతటి వెంకటేశం గౌడ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తమ్ముడు అంతటి నాగరాజు గుండెపోటుతో మరణించారు. వారి పార్థిహ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నకరేకల్ మాజీ శాసన సభ్యులు ఉద్దీపన చైర్మన్ శ్రీ వేముల వీరేశం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి . అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాటన్ వెంకటేశం, జెడ్పిటిసి సుంకర యాదగిరి ధనమ్మ, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి, తాళ్ల వెల్లంల సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, ఏంబాయ్ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, తాళ్లవేళ్ల ఎంపీటీసీ లక్ష్మిపతి, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, పెద్దకాపర్తి సర్పంచ్ మరియు జలంధర్ రెడ్డి, సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, పిట్టంపల్లి మాజీ సర్పంచ్ దుర్గయ్య, బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, ఏనుగు రఘుమా రెడ్డి, కాటం సత్తి ,అంశాల సత్యనారాయణ, గోపగోని నరసింహ, మురళి, బిఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షులు బూరుగు సత్తయ్య, మొదలగు నాయకులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఘాటు కౌంటర్



**నకిరేకల్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** నల్లగొండ సభలో రేవంత్ మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం.ఓటుకు నోటు కేసులో పట్టపగలు అడ్డంగా దొరికిన వెదవ రేవంత్ రెడ్డి కేసీఆర్ విమర్శించడం సిగ్గుచేటు.ఖబర్దార్ రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో, ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు.బ్లాక్ మెయిల్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి.వ్యాపార వేత్తలను, రాజకీయ నాయకులను భయభ్రాంతులకు గురిచేసే బ్లాక్ మెయిలర్ రేవంత్ రెడ్డి.కోట్ల రూపాయలతో పిసిసి పదవిని కొనుక్కున్న దద్దమ్మ రేవంత్ రెడ్డి.తెలంగాణ ప్రజలే కాదు మొదలు నీ పార్టీలోనే నిన్ను సహించే పరిస్థితి లేదు.మొదలు నువ్వు నీ పార్టీని సక్రమ మార్గంలో పెట్టుకొని తర్వాత ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తే మంచిది.కొడంగల్ లో తన్ని పంపినా రేవంత్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదు.ఏ నాయకుడు చెయ్యని సాహసోపేతమైన పథకాలు కేసీఅర్ అమలు చేస్తున్నారు.ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అంబేద్కర్ విగ్రహం మన తెలంగాణలో ఉన్నది.పారదర్శకంగా కేసీఅర్ పాలన దేశానికి ఆదర్శంగా నిలిచింది.మా పార్టీలో ఎవ్వరు తప్పు చేసినా కుటుంబ పెద్దలా కేసీఅర్ దండిస్తారు.ఉద్యమ నాయకుడు మంత్రి జగదీష్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలి.చిల్లరమల్లర మాటలు మాట్లాడితే నల్లగొండ ప్రజలు ఎప్పటికి సహించరు.సిగ్గుమాలిన ఆరోపణలతో కాంగ్రెస్ నాయకులు దిగజార్చుకున్నారు.ఎన్ని బలగాలు వచ్చినా, ఎంత బలగం ఉన్నా కుక్కతోక ఎప్పటికీ వంకరే అదే కాంగ్రెస్ నాయకుల తీరు. కాంగ్రెస్ పార్టీలో హేమాహేమీలం అనుకునే నాయకులకు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావు.తెలంగాణ ప్రజలంతా ఎప్పటికీ కేసిఆర్ వెంటే ఉంటారు.నల్లగొండ జిల్లాలో 12 సీట్లకు 12 సీట్లు బరాబర్ బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, జెడ్పిటిసి మాద ధనలక్ష్మి, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : కొలుపుల



**భువనగిరి, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద విజ్ఞప్తి చేసారు. శనివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి శాసన సభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి కి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొలుపుల వివేకానంద మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా నిలుస్తూ సమాజానికి నాల్గవ స్తంబంగా కొనసాగుతున్న తమకు నిలువ నీడ లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జర్నలిస్టులు అద్దె భవనాల్లో ఉంటూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కుటుంబాలను పోషించలేని జీవనం సాగిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు ఇల్లు లేదా ఇంటి స్థలం కేటాయిస్తామని చట్ట సభ సాక్షిగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల జలంధర్, జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్, ఎండీ ఇష్థియాక్ , మాడుగుల శంకర్, ఎండీ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు అందించాలి

**:భాజపా మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్**

### ......మండలంలో పలు గ్రామాల్లో పంటలను పరిశీలించిన భాజపా శ్రేణులు



**చింతపల్లి ఏప్రియల్ 29(మనం న్యూస్):** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని భాజపా మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతుల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన.....మాట్లాడుతూ....ఎరువు దుకాణాదారులు, వ్యాపారులు, అధికారులు కుమ్మకై రైతులకు నాణ్యత లేని విత్తనాలు సరఫరా చేయడం జరిగిందని ఆయన ఆరోపించారు. నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు నేడు వరి పూర్తిగా తాలుగా తయ్యారు కావడం వల్ల మిల్లర్లు కొనుగోలు చేసుకోకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్‌గౌడ్, గడ్డి మహేందర్, సంతోష్, మహేష్ పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

**గరిడేపల్లి, ఏప్రిల్29,మనంన్యూస్ః** గ్రామపంచాయితీ కార్యాలయాల్లో జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా పనిచేస్తున్నవారిని రెగ్యులర్ చేయాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె నిర్వహించారు. శనివారం సమ్మెకు సీపీఐ పార్టీనాయకులు మద్దతు ప్రకటించి మాట్లాడుతూ.... ప్రతి అభివృద్ధిపనిలో పంచాయితీ కార్యదర్శుల సేవలు ఉన్నాయని జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ప్రోభియేషన్ కాలం 4సంవత్సరాలు పూర్తి అయినందున తక్షణమే ప్రభుత్వం తమ సేవలను గుర్తించి రెగ్యులర్ చేయాలని, విధి నిర్వహణలో మరణించిన జూనియర్ పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలకు ఆర్థికంసాయం అందించి కారుణ్య నియామకాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి పోలక వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, అప్పయ్య, గోవిందరెడ్డి, పీర్‌సాహెబ్, నబీసాహెబ్, ఈదయ్య, జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి



**కేతేపల్లి, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** కేతేపల్లి మండలం భీమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు సిఎం కేసిఆర్ కృషి చేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రూ.45 లక్షలతో అభివృద్ధి చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి ప్రారంభించారు.విద్యార్థులకు ఆటవస్తువులను పంపిణి చేశారు. అనంతరం కేతేపల్లి మండల కేంద్రం లో 25 లక్షల అభివృద్ధి పనులకు మరియు తుంగతుర్తి గ్రామంలో 35 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మ మార్కెట్‌లో క్యాంటిన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే లింగయ్య



**నకిరేకల్, ఏప్రిల్ 29 (మనం న్యూస్):** రైతులకు అనేక ప్రయెజనాలను సీఎం కెసిఆర్ ప్రభుత్వం కల్పిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.నకిరేకల్ పట్టణంలోని నిమ్మ మార్కెట్ యార్డ్ లో శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంటిన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మార్కెట్ యార్డుకు వచ్చిన రైతులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం క్యాంటిన్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, జెడ్పిటిసి మాద ధనలక్ష్మి, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆపదలో అపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

### – పలు వార్డుల్లో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ



**హుజూర్‌నగర్,ఏప్రిల్29,మనంన్యూస్ః** నిరుపేదల కుటుంబాలకు ఆపదలో అపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మంజూరైన రూ. 3,51,000ల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పట్టణంలోని వివిధ వార్డుల్లో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి పంపీణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా ఉన్నాయని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు అందిస్తున్న చెక్కులు వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ కార్యదర్శి బెల్లంకొండ అమర్, గొట్టె రామయ్య, పట్టణ మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరెడ్డి, కౌన్సిలర్లు అట్లూరి మంజూల హరిబాబు, చిలకబత్తిని సౌజన్య ధనుంజయ, గుండా ఫణికుమారి, కొమ్ము శ్రీను, యరగాని గుర్వయ్య, గుంజా భవాని, గాయత్రిభాస్కర్, ములకలపల్లి రాంగోపి, సాయిరాం, వికాస్, రాము, మల్లేష్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న చింతపల్లి సాక్షి రిపోర్టర్ కొండల్

## ......ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకం: ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ

**చింతపల్లి ఏప్రియల్ 29(మనం న్యూస్):** నేటి సమాజంలో ప్రజా సమస్య పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర ఎంతోకీలకమైందని ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన సాక్షి(రిపోర్టర్)గా పని చేస్తున్న కొల్కలపల్లి కొండల్ కి శనివారం హైదరాబాద్(రవీంద్రభారతీ)లో ఉత్తమ జర్నలిస్టు అవార్డును ఛైర్మన్ చేతుల మీదుగా అందించారు. ఈ మేరకు కొండల్ మాట్లాడుతూ....సమాజంలో జరుగుతున్న అవినీతిని పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతరం పని చేస్తామన్నారు. బాధ్యతాయుతంగా పని చేస్తుంటే అవార్డులు అందుకోనే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారు ఎదుర్కొనే అంశాలను పత్రికలో ప్రచురితం చేయడానికి జర్నలిస్టులందరూ కృషి చేయాలన్నారు. అవార్డు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రైతుల బ్రతుకులు ఆగమ్యగోచరంగా తయ్యారు మారింది

**పెన్‌పహాడ్, ఏప్రిల్29(మనం న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బిజేపీ నాయకులు మండలంలోని అన్నారం, మాచారం, పెన్‌పహాడ్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడంపై రైతులతో మాట్లాడడం జరిగింది. ఆనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, పార్లమెంట్ కోకన్వీనర్ తుక్కని మన్మదరెడ్డి, దళిత మోర్చజిల్లా అధ్యక్షుడు వల్దాసు ఉపేందర్‌లు మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రైతుల బతుకులు ఆగమ్యగోచరంగా తయారైంది. ఒక రైతు బంధు పథకం ఇచ్చి రైతులను నానా ఇబ్బందులు పెడుతున్నారు. రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయకుండా ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరతో కొనుగోలు చేస్తుండడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. ఆకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే రూ. 20వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మండల ఇంఛార్జి పోకల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి చెన్ను రమణారెడ్డి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అక్బర్, శివ, వెంకన్న, గణేష్, వెంకన్న, సంజీవ, విషయ్, సలీం, పాషా, రమేష్, రామారావు, విజయ్, సతీష్, సైదులు, వెంకటేశ్వర్లు పిచ్చయ్య, బజారు, నర్సయ్య, బిక్షమయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.



# జనాభా లెక్కల్లో కులాల వారీగా లెక్కించాలి

**తిరుమలగిరి, ఏప్రిల్29(మనం న్యూస్):** జనాభా లెక్కలలో వారీగా లెక్కించాలని బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు కోరారు. శనివారం మండలంలోని జలాల్‌పురం గ్రామంలో బీసీ నాయకులతో, కులసంఘ నాయకులతో కుల గణన కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా లెక్కల్లో కులాల వారీగా లెక్కలు సేకరించుకోవడం వల్ల బీసీలోని కులాలు విద్యా, ఉద్యోగ, రాజకీయ ఆర్థిక రంగంలో వెనుకబడిపోతున్నారని చెప్పారు. దేశంలో ప్రతి దానికి లెక్కలు ఉన్నాయి కానీ ప్రతి సామాజిక వర్గానికి లెక్కలు ఉన్నాయయి కానీ బీసీలోని కులాలకు లెక్కలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 29 రాష్ట్రాలలో 17 రాష్ట్రాలు జనగణనలో కులగణన చేయాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తీర్మానాలు పార్లమెంట్‌కు పంపడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన విషయంలో కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకవచ్చి బీసీలోని కులాలకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ముత్తినేని హనమంతు, బీఆర్ఎస్ బీసీసెల్ మండలశాఖ అధ్యక్షుడు దాచేపల్లి వెంకన్న, బొడ్డు సైదులు, వార్డు సభ్యులు వేముల అశోక్, చేగోని శ్రీనివాస్, అంజయ్య, నల్లమాస శ్రీనివాస్, కిష్టయ్య, రాజీవ్, గాదరబోయిన లింగయ్య, బ్రహ్మం, లింగయ్య, బీసీ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



# పశు వైద్య వృత్తిలో వైవిధ్యాన్ని ప్రోత్సహించాలిః డా. శ్రీనివాసరావు

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 29 మనం న్యూస్ః** పశు వైద్య వృత్తిలో వైవిధ్యాన్ని ప్రోత్సహించాలని పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం దురాజ్‌పల్లిలోని ఆలేటి ఆటం ఆశ్రమంలో నాన్ గెజిటెడ్ వెటర్నరీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హజరై గోశాలలోని గోవులకు దానా పశుగ్రాసం, క్యాల్షియం మినరల్ మిక్సర్ వంటివి అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని అనాథ వృద్ధులకు, వికలాంగులకు పండ్లు, అల్పాహారాన్ని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్రావు, శేఖర్, ఆకాష్‌వర్మ, శ్రీనాథ్, హుస్సేన్, రమేష్, బాలు, సైదులు, చిరంజీవి, శేషగిరి,



# రైతులను దోచుకుంటున్న సెర్ఫ్ కేంద్రాల నిర్వాహకులు

**తిరుమలగిరి, ఏప్రిల్29(మనం న్యూస్):** రైతులను మోసం చేస్తు అక్రమంగా ఎక్కువ తూకం వేస్తూ రైతులను దోపిడి చేస్తున్న సెర్ఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధుల బృందం మండలంలోని తొండ గ్రామంలో నిర్వహిస్తున్న సెర్ఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.రైతుల నుండి ధాన్యం కొనుగోలు తూకం వేసే క్రమంలో 41కిలోల తూకం వేసే బదులుగా 47కేజీలు బస్తాలను తూకం వేశారని బస్తాకు 6కేజీలు అదనంగా తూకం వేశారని బస్తాకు 6కేజీలు అదనంగా తూకం వేసి రైతుల్ని మోసం చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జి ఎల్లంల యాదగిరి, సీపీఐ మండల కార్యదర్శి తిప్పిరాల శ్రీకాంత్, ఎండి ఇక్బాల్, కనుక అశోక్, భూతం రవి, బండారు నారాయణ, మోహన్‌రావు, లక్ష్మయ్య, బిక్షం, వెంకన్న, సత్తయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# భారతి డిగ్రీ కళాశాల్లో మాల్ టస్క్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం

## .......విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించుటకు శిక్షణ



**చింతపల్లి ఏప్రియల్ 29(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్)లోని భారతి డిగ్రీ కళాశాల్లో విద్యార్థులకు తెలంగాణ అకాడమీ స్కిల్స్ పరిజ్ఞానంపై శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త ఆంటోని డిసౌజ మాట్లాడుతూ....నేటి సమాజంలో విద్యార్థుల దశ ఎంతో కీలకమైందన్నారు. ఇందులో భాగంగా 50 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేశారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో కలిసి-మెలిసి మెలిగి ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఈటాస్క్‌ను ఉపయోగించుకోని విద్యార్థులు ఉద్యోగ అవకాశాలకు తగిన ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూదినమోని హన్మంతు, వైస్ ప్రిన్సిపాల్ కడారి ఆంజనేయులు, టాస్క్ క్లస్టర్ మేనిజర్ సుధీర్ నాయక్, ఉపాధ్యాయులు శంకర్, పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్త కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్‌రావు జన్మదిన వేడుకలు



**హుజూర్‌నగర్,ఏప్రిల్29,మనంన్యూస్ః** సామాజిక కార్యకర్త కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్‌రావు పుట్టినరోజు వేడుకలను యూత్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. యూత్ కమిటీ సభ్యులు కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్‌రావును శాలువగజమాలతో ఘనంగా సన్మానించి భారీ కేక్‌కట్ చేశారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, యూత్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా శకుంతలారెడ్డి నియామకం



**గరిడేపల్లి,ఏప్రిల్29,మనంన్యూస్ః**

హుజూర్‌నగర్ నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా శకుంతలారెడ్డి ని నియమించి శనివారం జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అనురాధ కిషన్‌రావు చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. మండల పరిధిలోని కొండాయిగూడెం గ్రామానికి చెందిన కేతిరెడ్డి శకుంతలారెడ్డికి మహిళ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడం పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృష్టి చేస్తానని తన నియామకానికి సహకారించిన ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతికి, జిల్లా కాంగ్రెస్ పార్టీనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించండి

**తిరుమలగిరి, ఏప్రిల్29(మనం న్యూస్):** పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంట నష్టపోయిన రైతులను పరామర్శించడానికి వెళుతూ ఉండగా వైఎస్సార్ పార్టీ నాయకులు మున్సిపాలిటి కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో భారీగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకాల వర్షాలు, వడగండ్ల వానకు రెండు లక్షల 50వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష 50 ఎకరాకు పంట నష్టపరిహారంగా పది వేలు ఇస్తానని మార్చి నెలలు ప్రకటించి ఇప్పటి వరకు అందించలేదని చెప్పారు. వడగండ్ల, ఆకాల వర్షాలకు వరి, మామిడి, మిరప, మొక్కజోన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతులను కోలుకోకుండా చేశాయని ఆవేధన వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ 9సంవత్సరాలలో రైతులకు రుణమాఫీ చేయలేదని చెప్పారు. విత్తనాలు ఎరువులు మీద సబ్సిడీలు ఎత్తివేయడం వల్ల పంట పెట్టుబడులు రైతులకు ఎక్కువైనాయని చెప్పారు. దళిత బందు పథకంలో ఎమ్మెల్యేలు, నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడ్డ చిట్టా ఉందని చెప్పే ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతి పాల్పడిన ఎమ్మెల్యేలు, నాయకులపైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్టల రామ్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జి ఏపూరి సోమన్న, చింత సురేష్ పాల్గొన్నారు.



## స్కాలర్ షిప్ ఇచ్చే నోటిఫికేషన్ అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలి

**మోత్కూరు, ఏప్రిల్ 29(మనం న్యూస్) :** మోత్కూరు మండలం సదర్శపురం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అర్ ఐ శ్రీనివాస్ దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి,మతం,కులం, లింగభేదం, పౌర హక్కులు అనేవి చట్టాల ద్వారా ఏర్పడిన హక్కుల సముదాయం అని,ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన పలు ప్రభుత్వ అమలు చేస్తున్న పలు పథకాలను సంబంధించి బెస్ట్ అవల్లైబుల్ స్కీం ద్వారా 1 తరగతి డే స్కాలర్ షిప్ మరియు 5 వ తరగతి రెసిడెన్షియల్ వసతిలతో ప్రైవేట్ పాఠశాలలో విద్యను అందించడానికి జిల్లా లో 1టక్లాస్ కి 22 మంది 5టజి క్లాస్ 22 మంది స్కాలర్ షిప్ కోసం ఇచ్చే నోటిఫికేషన్ అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచిచారు, దళిత వాడల్లో ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కారించండం కోసం ప్రభుత్వం ఏర్పటు చేసిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని కాబట్టి ఇట్టి కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోని ముందుకు సాగాలని కోరారుఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వర్రె కవిత – శ్రీనివాస్,అఖిగ్ని ప్రసన్న,ఖుఅ సైదులు, పర్రేపటి బిక్షం,దొండ నర్సింహ, పర్రేపటి చిన్న బిక్షం,తీగల కొమురయ్య,పర్రేపటి అశోక్,అంద్రయ్య, పరమేష్,పర్రేపటి సమ్మన్న,ప్రవీణ్,శ్రీను,నర్సయ్య,మహిళలు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు



## బహుజన బిడ్డ బెల్లి లలిత సేవలు చిరస్మరణీయం

**మోత్కూరు, ఏప్రిల్ 29(మనం న్యూస్) :** తెలంగాణ గాన కోకిల బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ మలిదశ ఉద్యమానికి పునాది వేసిన బహుజన బిడ్డ బెల్లి లలిత సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి( బి.ఆర్.ఎస్.ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మోత్కూరు లో బెల్లి లలిత 49వ,జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమానికి తన ఆట,పాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ 1997 సంవత్సరం లో యాదాద్రి భువనగిరి లో తెలంగాణ ఉద్యమ కారులు నిర్వహించిన ధగపడ్డా తెలంగాణసభను విజయవంతం చేయడంలో ఆమె కీలకపాత్ర పోషించారని ఆమె సేవలను గుర్తు చేశారు.తన పుట్టిన భువనగిరి ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగు నీటి కష్టాలపై మహిళ లను చైతన్యం చేసి త్రాగునీటి పై నాటి పాలక ప్రభుత్వాలపై పోరాటాలు చేసి అట్టి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేసిన గొప్ప వ్యక్తి బెల్లి లలిత'ని అన్నారు.పేద ప్రజలు ఎదుర్కొంటున్నా సమస్యలతోపాటు మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన బెల్లిలలిత ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బెల్లి లలిత కుమారుడు శ్రీరామ్ మురళి కృష్ణ బీసీ సంఘం నాయకులు బయ్యని రాజు,అన్నం దాసు మణికంఠ, బుంగపట్ల శ్రీహరి ఏర్పుల ఆనంతయ్య, చేడే ప్రవీణ్ , పురుగుల నర్సింహ్మా బోడ,భాస్కర్ సి.హెచ్ ,సైదులు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు..



## బొడ్రాయి పండగకు ఇంటిబిడ్డగా హాజరైన ప్రియదర్శిని మేడి

**చిట్యాల, ఏప్రిల్ 29(మనం న్యూస్):** చిట్యాల మండలంలోని వట్టిమార్తి గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి పండుగ కు శనివారం బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి ఇంటిబిడ్డగా హాజరై బొడ్రాయి పండుగకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని మేడి కి చీర సారె పెట్టి ఆశీర్వదించారు.గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బొడ్రాయి మహోత్సవ కార్యక్రమం ఆహ్వానం మేరకు ప్రియదర్శిని మేడి వచ్చి బొడ్రాయి ఉత్సవంలో పాల్గొని గ్రామస్తుల్లో నూతన ఉత్సాహాన్ని తెచ్చారు. ప్రియదర్శిని మేడి రావడంతో కార్యకర్తలు కూడా అంతే నూతనోత్సాహంతో బొడ్రాయి ఉత్సవంలో పాల్గొన్నారు.గ్రామ నాయకులు స్వాగతం పలికారు. ఉత్సవ కమిటీ సభ్యులు పూజారులు ఆహ్వానం పలికారు. ఉత్సవ కమిటీ సభ్యులు ప్రియదర్శిని మేడి తో ప్రత్యేక పూజలు చేయించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య,గ్రామస్తులు మేడి శ్రీను, మేడి విరస్వామి, మేఖం శేఖర్, నందిపాటి హరీష్ బిఎస్పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఐకెపి కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్



**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్29(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని బొల్లంపల్లి, అడివెంల, వేల్పుచర్ల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ యాదగిరెడ్డి పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు ఆకాల వర్షాలకు ధాన్యం దడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట వీఆర్ఏ చింతల వీరయ్య, సెంటర్ నిర్వాహకులు చిర్రబోయిన వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లో తడిసిన ధాన్యం



**తిరుమలగిరి, ఏప్రిల్29(మనం న్యూస్):** మండల కేంద్రంలోని శనివారం కురిసిన వర్షానికి మార్కెట్‌లోని రైతుల ధాన్యం తడిసిపోయింది. వర్షం వస్తుందని ముందస్తుగా కొంత మంది రైతులు పట్టాలు కొనుక్కొని వచ్చి ధాన్యం రాశుల తడవకుండా పట్టాలు కప్పుకున్నారు. కొంత మంది రైతులు పట్టాలు తెచ్చుకోలేని స్థితిలో ఉండడంతో వారి ధాన్యం రాశులు తడిచిపోయి వర్షం నీటితో కొట్టుకపోయింది. పట్టాలు కప్పుకున్న వర్షం నీరు కింది నుంచి వెళ్లి కింది బాగం ధాన్యం తడిసిపోయింది. మార్కెట్ ఛైర్మన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్ ఖరీదారులతో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయించారు. మార్కెట్‌లో కింటాకు రూ. 1410 నుండి రూ. 1749 వరకు ధర పలికింది. మార్కెట్‌కు 24539 బస్తాలు ధాన్యం వచ్చింది.30వ తేది ఆదివారం 1న మేడే ఉన్నందున తిరిగి మార్కెట్ 2వ తేదిన మార్కెట్ ఉంటుందని మార్కెట్ ఇంఛార్జి కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు.

## ఘనంగా రామరాజు విద్యాసాగర్‌రావు వర్ధంతి



**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్29(మనం న్యూస్):** రామరాజు విద్యాసాగర్‌రావు వర్ధంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రామరాజు విద్యాసాగర్‌రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజు, సుదీర్‌రెడ్డి, నాగమణి, యాదమ్మ, నవీన్ తదితరులు ఉన్నారు.

**జాజిరెడ్డిగూడెంలో...** రామరాజు విద్యాసాగర్‌రావు 6వ వర్ధంతి వేడుకలను జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన చిత్రపటానికి గ్రామస్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన పేరు మీద నిర్మించిన ఫంక్షన్‌హాల్‌ని త్వరలో ఓపెన్ చేసి ప్రజలకు అందుబాటులో తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు సుతారపు పిచ్చయ్య, సుతారపు కిష్టయ్య, దాసరి సోమయ్య, తాటిపాముల జలేందర్, కుంభం సత్తయ్య, బింగి కృష్ణమూర్తి, టి. జలేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మారని అధికారి తీరు... సర్వత్రా సభ ఆగ్రహం

- తడిసిన ధాన్యం షరతులు లేకుండా కొనుగోలు చేయాలి
- ఫార్మా కంపెనీ రద్దు చేయాలని సభ ప్రాంగణంలో నిరసన
- సర్వసభ్య సమావేశంలో పలు అంశాలు తీర్మానం
- సమావేశానికి హాజరు కాని అధికారులపై మండిపడ్డ ఎంపీపీ




**మునుగోడు, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం లో సభ అధ్యక్షులు మరియు ప్రజా ప్రతినిధులు పలుమార్లు మందలించిన మారని అధికారి తీరుపై సర్వత్రా సభ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల ఎంపీపీ కర్నాటి స్వామి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల ఆర్ అండ్ బి అధికారి తమ ఎజెండా అంశములను వ్యక్తపరుస్తుండగా మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న కలగజేసుకుని ఆర్ అండ్ బి రోడ్లు విస్తరణ జరిగేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువల నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యం వహించారని అన్నారు. నల్లగొండ కు వెళ్ళే రోడ్డులో దాదాపు 300 మీటర్లకు పైగా మురికి కాలువ నిర్మాణం ఎందుకు నిలిపివేశారని అడగగా అందుకు అధికారి సరైన సమాధానం ఇవ్వనందున సభ అధ్యక్షులు మరియు ప్రజాప్రతినిధులు కలగజేసుకొని సమావేశంలో పలుమార్లు హెచ్చరిస్తున్న మీ తీరు మారకుండా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారి తమ ఏజెండా అంశములను చదువుతుండగా వివిధ గ్రామాల సర్పంచులు కలగజేసుకొని అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్నా ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులకు సహకరించాలని కోరారు. మండల విద్యాధికారి తమ ఎజెండా అంశాలను చదువుతుండగా సభాధ్యక్షులు కలగజేసుకొని మండల కేంద్రంలో ఒక ప్రైవేటు విద్య సంస్థ సీబీఎస్ఈ పర్మిషన్ లేకున్నా విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేశారని ఆ స్కూల్ యొక్క బస్సులకు ఫిట్నెస్ లేదని ఆర్టీవో రెండు బస్సులను పట్టుకొని సీజు చేశారని అట్లాంటి అనుమతులు లేని స్కూల్ పై మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సభాముఖంగా నిలదీశారు. అంతా జిల్లా విద్య అధికారులదే నాకేం పట్టనట్లుగా మండల విద్య అధికారి వ్యవహరించారు. మండల తహశీల్దార్ తమ ఎజెండా అంశములను వివరిస్తుండగా సర్పంచ్ మిర్యాల వెంకన్న కలగజేసుకుని మునుగోడు మండల కేంద్రంలోని వాగులో నుంచి ఇసుక అక్రమంగా తరలించడం వల్ల చుట్టూ ఉన్న వ్యవసాయ బోర్లు బావులలో నీటిమట్టం తగ్గి వరి పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. అందుకు తాసిల్దార్ సాండ్ టాక్స్ ద్వారా మాత్రమే ఇసుక పర్మిషన్ ఇస్తానని హామీ ఇచ్చారు. గత నెల నుంచి మండల అభివృద్ధి దృష్ట్యా సిసి రోడ్ల నిర్మాణం కోసమై పంచాయితీ రాజ్ ఏఈ ఇచ్చిన పోసిటింగ్లో ప్రకారం వివిధ గ్రామాలకు ఇసుక అనుమతులు ఇచ్చామని ప్రస్తుతం ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై సభాధ్యక్షులు మండిపడ్డారు. సభ సజావుగా సాగుతున్న సమయంలోనే మండలంలోని సర్పంచులు గ్రామపంచాయతీకి రావాల్సిన బకాయిలు చెల్లించడం లేదని ఎస్ఎఫ్సి జనరల్ నిధులు ప్రభుత్వం చెల్లించకుండా ఉండడంవల్ల ఇబ్బందులకు గురవుతున్నామని సభ అధ్యక్షులకు వినతి పత్రం అందజేశారు. కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు తమ గ్రామంలో ఏర్పాటు కానున్న ఫార్మా కంపెనీ అనుమతులను రద్దు చేయాలని నిరసిస్తూ సమావేశంలో నిరసన తెలుపుతూ సభాధ్యక్షులకు సర్పంచులు మరియు ఎంపీటీసీలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కాల పరిమితి నాలుగు సంవత్సరాలు పూర్తి అయినందున ప్రభుత్వం తమను రెగ్యులర్ చేయాలంటూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సభా అధ్యక్షులకు సర్పంచులు ఎంపీటీసీలతో కలిసి వినతి పత్రం అందజేశారు. వెంటనే సభాధ్యక్షులు ఫార్మా కంపెనీ రద్దు చేయాలని, జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, ఎస్ఎఫ్సి జనరల్ నిధులు వెంటనే విడుదల చేయాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ తీర్మాన లను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో విజయ్ భాస్కర్, ఎంఈఓ నరసింహ, వైస్ ఎంపీపీ అనంత వీణ, ఏవో శ్రీనివాసు, సిడిపిఓ కవిత, ఏపీఎం శ్రీదేవి, ఆర్ అండ్ బి ఏఈ శిరీష్, పీఆర్ ఏఈ రామకృష్ణ, ఏపీఓ శ్రీనయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగులులో మొదటి స్థానంలో నల్గొండ జిల్లా

**త్రిపురారం, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :**
వడ్ల కొనుగోలు లో రాష్ట్రం లో నిన్నటి వరకు మొత్తం 55 లక్షల క్వింటాళ్ల వడ్ల కొనుగోలు జరిగితే, ఒక్క నల్గొండ జిల్లాలోనే 18 లక్షల క్వింటాళ్ల కొనుగోలు జరిగి, ప్రథమ స్థానలో నిలిచిందని, 16 లక్షల క్వింటాళ్ల కొనుగోలు తో, నిజమాబాద్ జిల్లా రెండవ స్థానం లో ఉంటే, 3 లక్షల క్వింటాళ్ల కొనుగోలు తో కామారెడ్డి జిల్లా మూడవ స్థానం లో నిలిచిందని, మిగితా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు లక్ష క్వింటాళ్ల లోపే ఉన్నాయని నల్గొండ రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీ జయ చంద్రారెడ్డి తెలియజేశారు. మిర్యాలగూడ డివిజన్ ఇంఛార్జి ఆర్డీవో గా వ్యవరిస్తున్న ఆయన మాడుగులపల్లీ, వేంపల్లి, మిర్యాలగూడ, త్రిపురారం, నిడమునుర్ లోని పలు వడ్ల కొనుగోలు కేంద్రాలను కొనుగోలు పక్రియను తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల లోని రైతుల ను అడిగి సమస్యలు తెలుసుకొని,కొనుగోలు మరింత వేగం అయ్యేవిధంగా కునుగొలు కేంద్ర నిర్వాహకులకు తగు ఆదేశాలను జారీ చేశారు. వేగంగా కొనుగోలు చేయటమే కాక వేంపల్లి లో 98 శాతం ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన సెంటర్ ఇంఛార్జి ను అభినందించారు.నిడమనురు లో అధికంగా వడ్ల కుప్పలు ఉండటాన్ని గమనించి,రోజుకు 2500 క్వింటాళ్ల చొప్పున ధాన్యం కొనగోలు చేసి,మే 10 లోపు కోనుగోలు ను ముగించాలని అక్కడి తహసిల్దర్ కు, కొనుగోలు కేంద్ర



నిర్వాహకులు కు ఖచ్చిత ఆదేశాలు జారీ చేశారు. త్రిపురారంలో తహాశిలాధర్ ప్రమీల చోరువతో కొనుగోలు సాఫీగా ఉందని ఆమెను అభినందించారు.అక్కడి రైతులతో మాట్లాడుతూ కొనుగోలు సగం ముగిసిందని, ఇంకో 15 రోజులల్లో పూర్తి అయితుందని, ఇంత వేగంగా కొనుగోలు జరగటం వల్లనే మన జిల్లా రాష్ట్రం లో మొదటి స్థానం లో నిలిచిందని, దీనికి కారణం గౌరవ ప్రజాప్రతిధుల నిరంతర సూచనలతో, జిల్లా కలెక్టర్ శ్రీ వినయ కృష్ణారెడ్డి, ఆడిషనల్ కలెక్టర్ శ్రీ భాస్కర్ రావు, ఆర్ ఐ సైదులు, జిల్లా పౌర సరఫరా అధికారుల కరిన పర్యవేక్షణలో జిల్లా హమాలిలు, సిబ్బంది తీవ్ర కృషి కారణమని ఆయన అభప్రాయపడ్డారు.

# ఆర్థిక చేయూత



**సూర్యాపేట ఏప్రిల్ 29 మనం ప్రతినిధిః** ప్యారా వాలీబాల్ క్రీడాకారుడు అమరారపు సైదులుకు జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు రూ. 2.15 లక్షల చెక్కును సువెన్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ కంపెనీ నుండి ఆర్థిక చేయుతను శనివారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం, కల్మల్‌చెరువుకు చెందిన క్రీడాకారుడు సైదులు తాను ఏసియన్ జోన్ చాంపియన్ షిప్‌కు ఎంపికైనట్లు, తన ఆర్థిక స్థితిగతులు సరిగా లేని కారణంగా ఆర్థిక చేయూతను అందించవల్సిందిగా కోరగా, సువెన్ ఫార్మస్యూటికల్స్ కంపెనీ ముందుకు వచ్చి రూ. 2. 15 లక్షలను అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సువెన్ కంపెనీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి బి వెంకట్‌రెడ్డి, సువెన్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు, మేనేజర్ సిహెచ్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలి

**త్రిపురారం, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** రేపు హైదరాబాదులో జరగనున్న డీఎస్పీ పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభ కు త్రిపురారం మండలం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని డీఎస్పీ మండల నాయకులు పిలుపునిచ్చారు దళిత శక్తి ప్రోగ్రాం డి.ఎస్.పి ఆధ్వర్యంలో తెలంగాణలో మూడు కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్య స్థాపన కోసం డాక్టర్ విశారదన్ మహారాజ్ పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర మార్చి 15 2022 కల్వకుర్తి నుంచి మొదలై స్వధర్మంతో స్వశక్తితో స్వరాజ్యం కోసం సాగిన యాత్రలో ప్రజల్లో లక్షల మంది పీడిత ప్రజల్ని కలుసుకుంటూ 3000 గ్రామాలను 300 మండలాలు 33 జిల్లాలను దాటి 412 రోజులు సాగింది. ఏప్రిల్ 30న ఈ పాదయాత్ర ముగిస్తుంది. రేపు సాయంత్రం నాలుగు గంటలకి హైదరాబాద్ ఎల్బీనగర్ లోనే కాన్షిరాం రణస్థలంలో సరూరనగర్ క్రీడా మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నాం. మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, బొల్లంపల్లి శంకర్, పరంగి నాగరాజు, అనేపాక శ్రీకాంత్ ,మామిడి శీను, అవిరెండ్ల అశోక్, పడిశాల శేఖర్, పోలే సైదులు, కందుల బొల్లంపల్లి వెంకట్, రాజేష్, రాంబాబు, అనేకమంది పాల్గొన్నారు.

# రెండవ రోజుకు చేరిన జూ.పం కార్యదర్శుల నిరవదిక సమ్మె

**– సంఘీభావం తెలిపిన ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు**



**మునుగోడు, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :**
గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతూ జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డులను తెచ్చి పెట్టిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ అన్నారు. మునుగోడు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులర్ చేయాలంటూ తలపెట్టిన నిరవదిక సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. శనివారం మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీ తో కలిసి జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపి మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో పంచాయతీ కార్యదర్శుల సేవ ఉందని గుర్తించి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రోబిషినరీ కాలం ముగిసినందున వారిని రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘీభావం తెలిపిన వారిలో వైస్ ఎంపీపీ అనంత వీణ, సర్పంచులు మిర్యాల వెంకన్న, గుర్రం సత్యం, గుర్రాల పరమేష్, గజ్జల బాలరాజు, తాటికొండ సంతోష, నందిపాటి రాధా, వల్లూరి పద్మ, పానుగంటి పారిజాత, ఎంపీటీసీలు చెరుకుపల్లి కృష్ణయ్య, బొడ్డు శ్రావణి, వంటపాక వెంకటమ్మ, భీమనపల్లి సైదులు, ఈద నిర్మల తదితరులు ఉన్నారు.

## మేడే వాల్ పోస్టర్ల ఆవిష్కరణ!



**కోదాడ, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** స్థానిక లాల్ బంగ్లాలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయు) ఆధ్వర్యంలో 137 వ మేడే పోస్టర్లను ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతుల నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ శ్రమజీవుల పోరాట దినమైన మేడే ను ఘనంగా నిర్వహించాలని, ఎనిమిది గంటల పని దినం కోసం కార్మిక వర్గం తమ రక్తాన్ని ధారపోసి ప్రపంచ కార్మిక వర్గానికి చైతన్యాన్ని అందించిన రోజని, పెట్టుబడిదారీ వ్యవస్థకు సవాలు చేసిన రోజని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం సంపన్న పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా తీసుకు వచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకిస్తూ కార్మిక వర్గం ఈ మేడేని నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా వాడవాడలా ఎర్రజెండాను సమూన్నతంగా ఎత్తు పట్టి కార్మిక, కర్షక వర్గం తమ హక్కుల కోసం మేడే స్ఫూర్తితో ఉద్యమిస్తామని ప్రతిన బూనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి,విజయ్,మైసయ్య,కొండలు,రామారావు,వీరబాబు,ఖాసిం,నరేష్,నందు,వెంకన్న, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## నిర్లక్ష్యపు నీడలో పారిశుధ్యం

### – ప్రజారోగ్యం ప్రశ్నార్థకం



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** నందికొండ మున్సిపాలిటీలోని ఒకటవ వార్డు లో గత పది రోజులుగా పారిశుద్ధ్యం పడకేసింది, ప్రజారోగ్యం ప్రశ్నార్ధకంగా మారింది చెత్త పేరుకు పోయి దుర్గంధం వెదజల్లుతుంది అది కూడా మున్సిపాలిటీ ఆఫీసు ప్రహరీ గోడ వెనుక భాగంలో. ఒక పక్కన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్, పట్టణ ప్రగతి, పల్లెప్రగతి అని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని చెప్తుంటే అధికారులు మాత్రం అంటీ,ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఒకవైపు కరోనా కేసులు, మరోవైపు డెంగీ,మలేరియా, వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నా ఇలా జనసంచారం మధ్య చెత్త పేరుకుపోయి ఉండటం ఎంతవరకు సమంజసం అని స్థానికులు వాపోతున్నారు. ఇలా చెత్త ఉండటం వల్ల అక్కడి ప్రజలు, దుర్గంధం భరించలేక నరకం అనుభవిస్తున్నామని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి పరిసరాలలో చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని అక్కడున్న ప్రజలు కోరుకుంటున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**వలిగొండ, ఏప్రిల్ 29 (మనం న్యూస్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని గోపరాజుపల్లీ గ్రామాలో వివిధ పార్టీల నుండి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పదిహేను మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సి.పి.ఎం పార్టీ నుండి మాజీ ఉప సర్పంచ్ సంగపాక బిక్షపతి, సౌగపాక నవీన్, సలిగంజి ఎల్లయ్య, సి.పి.ఐ నుండి వల్లపు లింగయ్య, కాంగ్రెస్ నుండి మోత్కూరు శ్రీరాములు, రుద్రపెల్లి పెద్ద ముత్తయ్య, రుద్రపెల్లి మచ్చగిరి(చిన్న), కేతా యాదయ్య, కేతా వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి, వేములకొండ గుట్ట ధర్మకర్త పాశం మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపల్లి రమేష్, గ్రామ శాఖ ఉప అధ్యక్షుడు మేడి పరమేశ్, వార్డు మెంబర్ చిల్లర్ స్వామి సంగిశెట్టి చంద్రయ్య, సహాయ కార్యదర్శి కట్ట సురేష్ పాల్గొన్నారు.

## మహిళలు అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి...

### – నాబార్డ్ డిడిఎమ్ సత్యనారాయణ



**అనంతగిరి, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** మహిళలు అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలనీ నాబార్డ్ డిడిఎమ్ సత్యనారాయణ అన్నారు. అనంతగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమైక్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు... ప్రతి ఒక్క మహిళ అక్షరాసత్య పైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారు. మండలంలోని మహిళలు కూడా అదే విధంగా రాణించాలని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం లక్ష్మి, ఎమ్మెస్ కమిటీ, వివో కమిటీ, వివోఎస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత 49 వ జయంతి



**భువనగిరి, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద శనివారం తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత అక్క 49వ జయంతి సందర్భంగా భువనగిరి మండల గొల్ల కురుమ నాయకుల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాలులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుట్ట వీరేష్ యాదవ్,ర్యకల శ్రీనివాస్ కురుమ, గుండెబోయిన సురేశ్ యాదవ్, బెల్లీ చంద్రశేఖర్ యాదవ్, బాత్క అశోక్ యాదవ్, శ్రీరాం, శరత్ యాదవ్, బెల్లీ మధుకర్ యాదవ్, రాసాల భాగ్యరాజ్ యాదవ్, రాము యాదవ్ తదితర గొల్ల కురుమ నాయకుల పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో ఎస్ఆర్ నల్లగొండ విద్యార్థికి ఆలిండియా 481వ ర్యాంకు



**నల్లగొండ, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** జేఈఈ మెయిన్స్ ఫలితాలు శనివారొ విడుదల కాగా ఎస్ఆర్ విద్యా సంస్థలు నల్గొండ విద్యార్థికి ఆలిండియా ర్యాంకు వచ్చింది. ఎస్ఆర్ నల్లగొండ బ్రాంచ్ లో ఇంటర్ సెకండియర్ పూర్తి చేసుకున్న ట దత్తు జేఈఈ మెయిన్స్ విభాగంలో మొదటి ప్రయత్నంలోనే ట్ట క్యాటగిరిలో ఆలిండియా స్థాయిలో 481వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. అదే విధంగా మరో విద్యార్థి శేఖర్ కూడా ఎస్సి విభాగంలో 5013వ ర్యాంకు సాధించారాని నల్గొండ జోనల్ శ్రీనివాస రెడ్డి తెలిపారు కళాశాల స్తాయించిన మొదటి బ్యాచ్ లో 17 మంది విద్యార్థులు మెయిన్స్ ఎక్సమ్ రాయగా అందులో 9 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ కి సెలెక్ట్ అవ్వడం తో పాటు...అందులో ఆరుగురు విద్యార్థులు ఎన్ఐటీ లలో సీటు సాధిస్తారని యాజమాన్యం ఆశభావం వ్యక్తం చేశారు.అదే విధంగా ఎస్ఆర్ విద్యాసంస్థలు 100 లోపు 7 ర్యాంకులు సాధించింది అని యాజమాన్యం తెలిపారు .ఈ సందర్భంగా విద్యార్థులను ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఎనగందుల వారదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈఓ సురేందర్ రెడ్డి ,నల్లగొండ జోనల్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, ఏఓ సరితా రెడ్డి లు తో పాటు అధ్యాపక బృందం రాంక్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె



**త్రిపురారం, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** విధులు పూర్తిగా బంద్ చేసి శాంతి యుత సమ్మె చేస్తున్న త్రిపురారం మండలం లో ఉన్నటువంటి వివిధ గ్రామల జూనియర్ పంచాయతీ కార్యదర్శిలు శ్రీను, అవినాష్, శ్యామ్, ప్రసాద్, సతీష్ రెడ్డి, శంకర్, పరందాములు, అశోక్, బిక్షం నాయక్, అజమత్, మహిళ కార్యదర్శి లు ఝాన్సీ, వాణి, స్వరూప, వసుంధర,అరుణ, మగమ్మ,హరిత,పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి కింద పడి కార్మికుడికి గాయాలు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 29 (మనం న్యూస్ ) :** తాటి చెట్టు మీది నుంచి పడి గీత కార్మికుడికి గాయాలయ్యాయి ఈ ఘటన నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఏలుగూరి జానయ్య వయసు ( 45 ) వృత్తి గీత కార్మికుడు గత సంవత్సరాల పైబడిగా కల్లుగీసి జీవనం కొనసాగిస్తున్నాడు. రోజువారీగా సాయంత్రం ఐదు గంటలకు చింతలగూడెం చెరువు పక్కన ఉన్నటువంటి తాటి చెట్టు ఎక్కి కల్లు గీసి దిగుతుండగా మోకు జారడంతో కిందపడి గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. స్థానికులు మాట్లాడుతూ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె



**చండూర్, ఏప్రిల్ 29 (మనం న్యూస్) :** తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరుతూ శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సమ్మెకు బిజెపి నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు, దో టి వెంకటేష్ , ఎంపీటీసీ పల్లె వెంకన్న, సర్పంచ్ అబానబోయిన లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.